క్లుప్తంగా

భక్తిప్రపత్తులతో అమావాస్య పూజలు


విశేష అలంకరణలో బాటగంగమ్మ

బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లె బాటగంగమ్మ ఆలయంలో మంగళవారం భక్తిప్రపత్తులతో అమావాస్య పూజలు చేశారు. నూతన పంచలోహ కవచధారణతో అమ్మవారిని విశేషంగా అలంకరించారు. ఆలయం వద్ద పండరి భజనలు, కోలాటలు నిర్వహించారు. అర్చకులు నాగేంద్రస్వామి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

ఆర్వో ప్లాంట్ ప్రారంభం


ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న పెద్దిరెడ్డి

సదుం: స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో విదార్థులకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పీవీ.మిథున్ రెడ్డి చొరవతో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి తెలిపారు. మంగళవారం గురుకుల పాఠశాలలో ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మామిడి రైతులకు అవగాహన సదస్సు

సోమల: మండలంలోని మామిడి రైతులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఉద్యానవన శాఖ అధికారి సంతోషి కుమారి మంగళవారం తెలిపారు. మామిడి కోత అనంతరం పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తామని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సాంస్కృతిక సంపదతోనే సనాతన ధర్మం


నృత్యం చేస్తున్న కళాకారులు

శ్రీకాళహస్తి: సనాతన ధర్మం వర్ధిల్లాలంటే సాంస్కృతిక సంపదతోనే సాధ్యమని కళారాధన వ్యవస్థాపకులు బద్రీనాథ్ తెలిపారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో శ్రీరాధాకృష్ణ కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్యప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుకే వంద క్షేత్రాల్లో సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఐదో రోజు శ్రీకాళహస్తిలో కోట మండపం వద్ద ఈ నృత్య ప్రదర్శనలు నిర్వహించినట్లు చెప్పారు. ఆనంద కళాకేంద్రం గత మూడు నెలల ముందు హనుమాన్ చాలీసాను 108 సార్లు 101 మంది 14 గంటల 22 నిమిషాల 22 సెకండ్లు ఆపకుండా పఠించడంతో గిన్నీస్ రికార్డు సాధించామన్నారు. అదే తరహాలో ఇప్పుడు 22 రాష్ట్రాల్లో సుమారు 17వేల కిలోమీటర్లు నృత్య ప్రదర్శన ఇస్తూ గిన్నీస్ రికార్డు కోసం ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఐదో రోజు శ్రీకాళహస్తీశ్వరాలయంలో చేసినట్లు తెలిపారు.

ఘనంగా చిత్తూరమ్మ జాతర

చిత్తూరు రూరల్: నగరంలోని పెద్ద దళితవాడలో మంగళవారం చిత్తూరమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఉదయం విశేష పూజల అనంతరం పలు రకాల పుష్పాలతో అలంకరించిన హంస వాహనంపై అమ్మవారిని ఊరేగించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద అమ్మవారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు వారిని సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గంగమ్మకు పాలాభిషేకం

రేణిగుంట: మండలకేంద్రంలో గంగమ్మజాతర నిర్వహణకు సంబంధించి మంగళవారం అంకురార్పణ జరిగింది. ఏటా ఎంతో వైభవంగా జరిగే జాతర మహోత్సవం ఈసారి వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ చైర్మన్ సోలా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం సుమారు 300 మంది మహిళలు ఎర్రదుస్తులు ధరించి వేపాకు చుట్టిన పాలకుండను నెత్తిన పెట్టుకుని నడివీధి గంగమ్మ వద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు చేసి పాలకుండలను నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారి మూల విరాట్‌కు అభిషేక పూజలు చేశారు. అమ్మవారిని పాలాభిషేకం చేసి మొక్కులు చెల్లించారు. రాత్రి జాతర చాటింపు జరిగింది. ఈనెల 21వ తేదీ రాత్రి గ్రామవీధుల్లో గెరిగ ఊరేగింపు, 22న గంగమ్మ జాతర, గంగమ్మ ఆలయం వద్ద పొంగళ్లు, నడివీధి గంగమ్మ వద్ద అంబళ్లు, అమ్మవారి విశ్వరూప దర్శనం, 23వ తేదీన ఉదయం నడివీధి గంగమ్మ ప్రతిష్ట, రాత్రి వరకు మహా దర్శనం కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆలయ చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు జ్యోతినారాయణ, రావణన్, సదాశివరెడ్డి, సుబ్రమణ్యం, లక్ష్మీరెడ్డి, మునిరత్నం పాల్గొన్నారు.

జెండా ఊంచా రహే హమారా!


పలమనేరు: త్రివర్ణ పతాకాలతో నిర్వహిస్తున్న జాతీయ సమైక్యతా ర్యాలీ


పుంగనూరు: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ నరసింహప్రసాద్, అలీమ్‌బాషా

పలమనేరు, పుంగనూరు, కుప్పం నియోజకవర్గాల వ్యాప్తంగా 77వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. అలాగే దేశభక్తి పూరిత నృత్యాలతో అదరగొట్టారు.

పలమనేరు: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ, మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, సబ్‌కోర్టు వద్ద సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు జాతీయ పతాకం ఆవిష్కరించారు. బాపూజీ ఉద్యానవనంలో గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు మున్సిపల్ పాలకవర్గం నివాళులు అర్పించింది. తమ కార్యాలయాల వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, సీఐ చంద్రశేఖర్, తహసీల్దార్ కుప్పుస్వామి, ఎంపీడీఓ విద్యాసాగర్, ఎంఈఓ లీలారాణి, గ్రంథాలయం, సచివాలయాలు, కొలమాసనపల్లె పీహెచ్‌సీలో, నాగమంగళం వద్ద ముస్లింలు, పలు ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లు, వివిధ పార్టీల కార్యాలయాలు, మాజీ సైనికోద్యోగులు, పలమనేరు పరిరక్షణ సమితి, ఏపీఎన్‌జీఓలు, ఏపీ విశ్రాంత ఉద్యోగుల సంఘం, లారీ ఓనర్స్, డ్రైవర్స్ సంఘ నాయకులు స్వాతంత్య్ర దిన వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు చాన్నా కమాల్, కిరణ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, పట్టణ కన్వీనర్ జాఫర్‌తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు

గంటావూరు స్కూల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సంఘ నిర్వాహకులు సుభాన్ పిల్లలకు విద్యాసామగ్రిని, సోషల్ వర్కర్ మోహన్ నిరాశ్రయులకు భోజనం ప్యాకెట్లు, కొలమాసనపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి నాగరాజరెడ్డి విద్యార్థులకు నీటి సౌకర్యార్థం రూ.10వేలను విరాళంగా అందజేశారు.

జాతీయ సమైక్యతా ర్యాలీ

పలమనేరు పరిరక్షణ సమితి, ఏపీ ఎన్జీవోల ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా ర్యాలీ నిర్వహించారు. పీపీఎస్ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రమణ్యం పిళ్లై, నరసింహులు, ఆనందబాబు, సీఐ చంద్రశేఖర్, గురురాజారావు, మాజీ సైనికోద్యోగుల సంఘ నాయకులు పయణి, ఎఫ్‌ఆర్వో శివన్న, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఉద్యోగులు, వాణిజ్య, ట్రాన్స్‌పోర్ట్ సంఘాలు, డ్రైవర్లు, న్యాయవాదులు, పట్టణవాసులు పాల్గొన్నారు.

గంగవరం: మండల పరిషత్, తహసీల్దార్, వ్యవసాయ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, గ్రామ సచివాలయాలు, ఎంఆర్‌సీ, పీహెచ్‌సీలలో 77వ స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూజలు చేసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో గాంధీ, అంబేడ్కర్, నెహ్రూ, అల్లూరి సీతారామరాజు, మదర్‌థెరిసా, ఝాన్సీలక్ష్మీభాయ్ తదితరుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ పార్వతి, మండల పార్టీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, గంగవరం సర్పంచ్ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ ఉమాదేవి, పలువురు నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రెడ్డెప్ప, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ ఓబుల్ రెడ్డి జాతీయ పతాకం ఎగురవేసి మాట్లాడారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలలో వేడుకలు నిర్వహించారు. స్కూళ్లలో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులిచ్చారు. రాయలపేట సర్పంచ్ అరుణ పారిశుధ్య కార్మికులకు దుస్తులు వితరణ చేశారు.

బైరెడ్డిపల్లె: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, ఆయా కార్యాలయాల వద్ద తహసీల్దార్ కుమారస్వామి, ఎంఈఓ సాయిలీల, ఏఎస్ఐ వెంకటేష్, ట్రాన్స్‌కో ఏఈ హేమచంద్రుడు, వైద్యాధికారులు విజయ్‌చంద్ర, అరుణ్‌కుమార్, సచివాలయాల వద్ద సర్పంచులు జెండా ఆవిష్కరించారు.

వి.కోట: మండల పరిషత్, వెలుగు కార్యాలయాల్లో ఎంపీపీ యువరాజు, పోలీస్ స్టేషన్‌లో సీఐ ఆశీర్వాదం, గ్రామ సచివాలయాల్లో సర్పంచులు, వివిధ ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. సర్పంచ్ పీఎస్ లక్ష్మి, వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్, ఎంపీడీఓ మహేష్, ఎంఈఓ చంద్రశేఖర్, తహసీల్దార్ చిట్టిబాబు, మహిళా అధ్యక్షురాలు శశికళ పాల్గొన్నారు.

పుంగనూరు: స్థానిక కోర్టు ఆవరణలో న్యాయమూర్తులు వాసుదేవరావు, కార్తీక్, సింధు, మున్సిపాలిటీలో కమిషనర్ నరసింహప్రసాద్, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గాంధీ విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడారు. అలాగే మున్సిపల్ కార్మికులకు బహుమతులు పంపిణీ చేశారు. ఎంబీటీ రోడ్డులో జనగణమన కమిటీ సభ్యులు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటి వద్ద ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో చెంగారెడ్డి, మునస్వామి మొదలియార్, సెబ్ స్టేషన్‌లో సీఐ సీతారామిరెడ్డి పతాకావిష్కరణ చేశారు. స్థానిక రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమి ఆధ్వర్యంలో 200 మీటర్ల జాతీయ జెండాతో ప్రదర్శన చేశారు.

గిటార్‌పై జనగణమన

'రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమి' 6వ తరగతి విద్యార్థి అభినవతేజారెడ్డి జనగణమన గీతాన్ని గిటార్‌పై వినిపించి ప్రశంసలు అందుకున్నాడు. అలాగే బీజేపీ నేత అయూబ్‌ఖాన్, విశ్రాంత హెచ్‌ఎంలు సుబ్రమణ్యం, రామలింగప్ప బావిలో జెండా పట్టుకుని జలాసనం వేశారు.


బైరెడ్డిపల్లె : త్రివర్ణ పతాక ఆవిష్కరణలో నాయకులు


కుప్పం : ద్రవిడ వర్సిటీలో..


వి.కోటలో..


వి.కోట : జాతీయ జెండాలతో ప్రదర్శన చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చౌడేపల్లె: ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ రామమూర్తి ఎంపీడీఓ సుధాకర్, తహసీల్దార్ మాధవరాజు, జెడ్పీటీసీ దామోదరరాజు తదితరులు జాతీయ జెండా ఎగురవేశారు. సీఐ కృష్ణారెడ్డి, ఎస్ఐ రవికుమార్, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, ఎంఈఓ కేశవరెడ్డి, బోయకొండ ఇఓ చంద్రమౌళి తమ కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరించారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

చౌడేపల్లె ఉన్నత పాఠశాలలో చదువుల్లో ప్రతిభ కనబరుస్తున్న ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు కెనరా బ్యాంకు మేనేజర్ ఉమాశంకర్ రెడ్డి సహకారంతో రూ.20 వేల విలువైన ప్రోత్సాహక బహుమతులను ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యుడు అందజేశారు.

సోమల: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఈశ్వరయ్య, ఆయా కార్యాలయాల వద్ద తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఎంపీడీఓ నాగరాజ, ఎస్ఐ వెంకట నరసింహులు, ఏఎంసీ కార్యాలయం వద్ద మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, పీఏసీఎస్ కార్యాలయం వద్ద డాక్టర్ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు జెండాను ఎగురవేశారు. వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గంగాధరం, ఏపీఓ దినకర్ బాబు పాల్గొన్నారు.

సదుం: నేతాజీ, వైఎస్సార్ విగ్రహాలకు ఎంపీపీ ఎల్లప్ప, జెడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గురుకుల పాఠశాలలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, బూరగమందలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మారుతి, వేడుకలు నిర్వహించారు. సదుం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు.

పులిచెర్ల(కల్లూరు): మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, సింగిల్ విండో కార్యాలయంలో జిల్లా ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్ రెడ్డి, ఎంఆర్‌సీలో ఎంఈఓ సిద్దరామయ్య, సచివాలయాల్లో పోకల చంద్ర, షుకూర్, ఎన్ఎస్ రెడ్డి ప్రకాష్, ప్రతాప్‌రెడ్డి, రాణెమ్మ, రెడ్డి అహమ్మద్ తదితరులు జాతీయ జెండా ఎగురవేసి మాట్లాడారు.

రొంపిచెర్ల: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం, అలాగే తహశీల్దార్ అమరనాథ్, డీసీసీబీ డైరెక్టర్ హరినాథరెడ్డి, ఎస్ఐ కృష్ణయ్య, ఎంఈఓ ఇందిర, డాక్టర్ రిజ్వాన్, ట్రాన్స్‌కో ఏఈ రాంప్రసాద్ రెడ్డి, సర్పంచ్ ఇబ్రహీంఖాన్ తమ కార్యాలయాల వద్ద సాతంత్య్ర దినోత్సవం నిర్వహించారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ విజయశేఖర్, సర్పంచులు సుధారాణి, హేమలత, జీవలత, రమణయ్య పాల్గొన్నారు.

కుప్పం నియోజకవర్గం

కుప్పం: ఎందరో మహనీయుల త్యాగఫలితంగా దేశానికి స్వాతంత్య్రం వచ్చిందని ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం, మున్సిపల్ ఆఫీస్, మండల పరిషత్, మార్కెట్ కమిటీ కార్యాలయం, బాలురు, బాలిక ఉన్న పాఠశాలలతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, అంబేడ్కర్, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు ఎంపీ, ఎమ్మెల్సీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుప్పం బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ యువజనోత్సవం–2023లో పాల్గొని మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థులు దేశభక్తి పూరిత సాంస్కృతిక కార్యక్రమాలతో ఉర్రూతలూగించారు. ప్రతిభ చాటిన వారికి ఎంపీ, ఎమ్మెల్సీ బహుమతులు ప్రదానం చేశారు. అలాగే బాలికల ఉన్నత పాఠశాలలో టెన్త్ ప్రతిభావంతులకు మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ బహుమతులు అందజేశారు. ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, పార్టీ మండల కన్వీనర్ మురుగేష్, ఎంపీపీ అశ్విని, జెడ్పీటీసీ శరవణ తదితరులు పాల్గొన్నారు.

– ద్రవిడ వర్సిటీలో గాంధీ విగ్రహానికి ఉపకులపతి తుమ్మల రామకృష్ణ నివాళులు అర్పించి మాట్లాడారు. రెక్టార్ అనురాధ, రిజిస్ట్రార్ వేణుగోపాల్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కుప్పం : గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ భరత్, ఎంపీ రెడ్డెప్ప

రామకుప్పం: స్థానిక మండల పరిషత్, తహసీల్దార్, పోలీస్‌స్టేషన్, పీహెచ్‌సీలు, ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల, కస్తూర్బా పాఠశాలలు, వ్యవసాయ, వెటర్నరీ హాస్పిటల్, గ్రామ సచివాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. ఎంపీపీ సుబ్రమణ్యం, తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రాధాకృష్ణ, ఎస్ఐ శ్రీనివాస్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, పార్టీ కో కన్వీనర్ చంద్రారెడ్డి, మురుగేష్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

గుడుపల్లె: స్థానిక జెడ్పీ హైస్కూలులో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ జాతీయ పతాకం ఆవిష్కరించి స్వాతంత్య్ర దినోత్సవ ప్రసంగం చేశారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ విద్యాసాగర్, సర్పంచులు రామమూర్తి, చెన్నరాయన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, తహసీల్దార్ గుర్రప్ప, ఎస్ఐ లక్ష్మీకాంత్, సింగిల్ విండో చైర్మన్ క్రిష్ణమూర్తి, ఎంపీడీఓ, సీఈఓ మూర్తి తమ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. పీఈఎస్ మెడికల్ కళాశాలలో ప్రిన్సిపల్ క్రిష్ణారావు జాతీయ పతాకం ఎగురవేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్, సుబ్రమణ్యం, రాజు, బాలాజీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

శాంతిపురం: మండల సచివాలయం వద్ద ఎంపీడీఓ హేమమాలిని, పీఏసీఎస్ వద్ద చైర్మన్ మునిరత్నం గౌడు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మునస్వామి, వివిధ పాఠశాలల్లో రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసులు జెండా ఆవిష్కరించారు. నాయనపల్లె ప్రాథమిక పాఠశాలలో టీచర్లు రాక జాతీయ పతాకాన్ని ఎగుర వేయలేదని స్థానికులు ఎంఈఓ చంద్రశేఖర్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన పాఠశాలకు వెళ్లి, రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ కృష్ణమూర్తి సహకారంతో జెండా ఎగురవేశారు.


పెద్దపంజాణిలో..


సమరయోధుల వేషధారణలో బాలలు


కుప్పం : విద్యార్థినుల దేశభక్తి నృత్య ప్రదర్శన


రామకుప్పంలో..


పుంగనూరు కోర్టులో..


పుంగనూరు మండల పరిషత్ కార్యాలయంలో...


చౌడేపల్లె : ఎంపీడీఓ కార్యాలయం వద్ద..


సోమల :మండల పరిషత్ కార్యాలయం వద్ద..


సదుం: బహుమతులు అందుకున్న విద్యార్థులు


పులిచెర్లలో ..


రొంపిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో..


గుడుపల్లె : విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ భరత్, ఎంపీ రెడ్డెప్ప


పలమనేరు : కోర్టు వద్ద వద్ద జెండా ఎగురవేస్తున్న శ్రీనివాసరావు


టి.వడ్డూరు స్కూల్‌లో..


నాగమంగళం వద్ద జెండా ఎగురవేస్తున్న ముస్లిం మైనారిటీలు


కొలమాసనపల్లె పీహెచ్‌సీలో..

ఉత్తములకు ప్రశంసా పత్రాలు

రొంపిచెర్ల: విధి నిర్వహణలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా రొంపిచెర్ల మండలానికి చెందిన ముగ్గురు అధికారులు ఉత్తమ అధికారులుగా మంగళవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉషశ్రీ చరణ్, జిల్లా కలెక్టర్ షన్మోహన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్య్ర దిన సంబరాల్లో ఎంపీడీఓ రాజేంద్ర, బొమ్మయ్యగారిపల్లె కార్యదర్శి హరిబాబు, ఆరోగ్య కార్యకర్త గాయిత్రి ప్రశంసాపత్రాలను అందుకున్నారు. వీరిని పలువురు అభినందించారు.

సోమల: ట్రాన్స్‌కో ఏఈ మహేంధర్ రెడ్డి, పెద్ద ఉప్పరపల్లె పశువైద్యాధికారి చందనప్రియ, సోమల హెడ్ కానిస్టేబుల్ మునిప్రసాద్, వీఎల్ఓ నరసింహారెడ్డి కలెక్టర్, ఎస్పీ, జిల్లా పశువైద్యాధికారి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

పలమనేరు : పట్టణానికి చెందిన శానిటరీ సిబ్బంది చిన్నబ్బ, గంటావూరు సచివాలయ సిబ్బంది శివకుమార్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఉషశ్రీ చరణ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

పెద్దపంజాణి మండలం

పెద్దపంజాణి: స్థానిక తహసీల్దార్ కార్యాలయ సర్వేయర్ ఆంజనేయులు, వెలుగు ఏపీఎం క్రిష్ణప్ప, సీసీ చిన్నా జిల్లా అధికారుల నుంచి ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

సదుం: సదుం ఎస్ఐ మారుతి ఇన్‌చార్జి మంత్రి , కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.


జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎంపీడీఓ రాజేంద్ర


కార్యదర్శి హరిబాబు


గాయిత్రి


ఏఈ మహేందర్ రెడ్డి


హెడ్ కానిస్టేబుల్ మునిప్రసాద్


ఎస్ఐ మారుతి


సర్వేయర్ ఆంజనేయులు


ఏపీఎం క్రిష్ణప్ప


సీసీ చిన్నా